కం॥ మానవ నాయక! శోణిత
పాన మనోరథము చేతఁ బఱతేరఁ గనెన్
నేనని చెప్పిన నందుకుఁ
దా నిట్లనియెం బ్రియమ్ము దళు కొత్తంగన్॥ 195

వ॥ డింభికా! నీవు తీక్ష్ణవదనుండవు కాలం బెఱుంగవు దొంగవాని నైన మిక్కుటఁపు బోసెదవ వనిన నల్లితేఁడు నట్టిన మన్నించయుంబున కరుగు డునే! యన నీరవేసు దాతీణ్యమ్మున మహీపతి సుప్తుండైన రక్తపానంబు సేయుమని మునల యిచ్చిన నల్లియు నల్లుకొన్న సంతోషాతిశయంబున నియ్యకొని, రొప్పుడు ప్రొద్దు గ్రుంకునని రెదురుచూడ నంత నిశా సమ యంబగుడు రాజు భోజనం బారగించి శయ్యాతలంబునఁ జేరి నిద్రించు చుండ మెల్లన మత్కుణం బతని క్రిందకిం జని యా రాజుం గఱచిన నతం డదరి పడి లేచి. 196

కం॥ భూపతి ప్రతిహారులఁగని
దీపము దెమ్మనిన వారు దెచ్చిన యంతన్
వే, పారిపోయి మత్కుణ
మా పర్యంకమ్ము క్రింద నణఁగె భయమునన్ 197

గీ॥ మంచతల మెల్లఁ జూడఁ దన్మధ్యమందు
వస్త్ర యూక చరింపంగ వారు చూచి
యద్భుతం బంది యప్పటి కరుగు దెంచ
ననుచుఁ జంపిరి దాని ననంతరంబు॥ 198

వ॥ ఇట్లు గావున వివేక హీనునకుఁ దన శ్రీ రొంసంగిన వస్త్రయూక చెడిపోయిన చందమ్మునఁ జచ్చునని చెప్పిన విని మృగేంద్రుం డంగీకరించి యిట్లనియె మృగధూర్త! గోపతి యుద్ధ సన్నద్ధుండగుట, యేక్రమంబున నెఱుంగ వచ్చుననిన నతండిట్లనియె, నాయన డ్వాహమ్ము తన శృంగాగ్ర మ్ములు వంచుకొని యభిముఖుండై చకితుండునుంబోలె పాదాంతి కమ్ము చేరునప్పుడు దెలియుమని చెప్పి యచ్చోటు వాసి సంజీవకు కడకుం జనిన వాఁడు దమనకుం జూచి యిట్లనియె. 199

సీ॥ కుశలంబె యని పల్కఁగొల్చి మనెడు ప్రజ
కును దలంపఁగ నేఁటి కుశల మాత్మ
సంపదలను, మానసంబు ప్రాణంబులు
నధిపతి సొమ్ములటంచుఁ బలికె
ద్రవ్యంబు గలిగి గర్వము లేని వాఁడును,
భామామణుల వలఁ బడనివాఁడు,
నుర్వీశులకుఁ బ్రియం బొనరించు వాఁడును,
బంధురామయములఁ బడని వాఁడు

గీ॥ నర్థిసై గౌరవంబున నలరువాఁడు,
కపటచిత్తుని మాయలఁ గడచువాఁడు,
శమన పుటభేదనముఁ జేరఁ జనని వాఁడు,
మనుజుఁ డెవ్వాఁడు గలఁడు భూమండలమున! 200

మ॥ అన సంజీవకుఁ డిట్టి పల్కులకుఁ గార్యం బంతయున్ జెప్పు మ
న్నను, వాఁడిట్లని చెప్పె రాజునకుఁ బ్రమాణం బెట్టి నీ మాంసమున్
దను సేవించిన వారికెల్ల నిడ నాత్మం గోరియున్నాఁడు, ము
న్నన ఘా! మైత్రి ఘటించినాఁడవని నీ కాద్యంతమున్ జెప్పితిన్॥ 201

వ॥ అని పలికిన విని యత్యంత విషాదమ్మునఁ గుందుచుఁ సంజీవ
కుండు దమనకుం గనుంగొని యిట్లనియె. 202

మ॥ అపరాధ మొక్క కయింత లేని నను నన్యాయమ్మునన్ రాజు క
ష్టపు వృత్తిన్ జెఱుపంగఁ జూచె కడు నాశ్చర్యమ్ము! సర్వం సహా
ధిపులం దొక్కడి నీతి! చూడఁగ మదాంధీభూత చేతస్కులై
యుపకారం బొనరించు వానిఁ బరుగా నూహింతురుర్వీస్థలిన్॥ 203

కం॥ కారణము లేక యల్గును
వారణ మశకముల నొక్క వడువునఁ జూచున్
ధారుణి పతిఁ గొల్చుట మది
నారయ నల్పంబు విఠ్ఠలాత్మజ లక్ష్మా! 204

సీ॥ అనయము జాత్యంధున కర్థమ్ముఁ జూపు చం
దమున నరేశ్వరోదవము మాన్పి